క్లుప్తంగా

శివరామ్‌రెడ్డికి పీహెచ్‌డీ పట్టా అందజేత



గవర్నర్ చేతులమీదుగా పీహెచ్‌డీ పట్టా అందుకుంటున్న శివరామ్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని చైతన్యపురి కాలనీకి చెందిన మాలె శివరామ్‌రెడ్డి పీహెచ్‌డీ పట్టా, బంగారు పథకం అందుకున్నారు. స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో హెల్త్ సైన్సెస్‌లో బెస్ట్ పీహెచ్‌డీ థీసిస్‌గా ఆయన పీహెచ్‌డీ పట్టా, బంగారు పథకాన్ని అందుకున్నారు. శనివారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ తమిళిసై శివరామ్‌రెడ్డికి పట్టా అందజేశారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో సడక్ బంద్

చిట్యాల : మండల కేంద్రంలో బీఎస్పీ నాయకులు శనివారం సడక్ బంద్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రూప్–2 పరీక్ష వాయిదా పడటంతో మనస్థాపంతో బలవన్మరణానికి పాల్పడిన ప్రవళిక మృతికి నిరసనగా పార్టీ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై సడక్‌బంద్ నిర్వహించినట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేడి ప్రియదర్శిని, నాయకులు కిరణ్, అనిల్‌కుమార్, ప్రసాద్, యాదగిరి, మారయ్య, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిని కలిసిన బీజేపీ నాయకులు



కేంద్ర మంత్రితో కంకణాల శ్రీధర్‌రెడ్డి, పాలకూరి రవి తదితరులు

నల్లగొండ టూటౌన్ : హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి, పార్టీ జిల్లా మీడియా కన్వీనర్ పాలకూరి రవిగౌడ్ కేంద్ర మంత్రి కైలాస్‌చౌదరిని మర్యాదపూర్వకంగా కలిశారు. నల్లగొండ అసెంబ్లీ నుంచి పోటీ చేయడానికి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేసినట్లు వారు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో బీజేపీ నాయకురాలు కంకణాల నివేదిత, పాలకూరి ఏలేంద్రగౌడ్, కట్ట వెంకట్‌రెడ్డి, దుబ్బాక మల్లేష్ తదితరులు ఉన్నారు.

క్రైస్తవులు బీఆర్‌ఎస్ పార్టీకి బుద్ధి చెప్పాలి

నల్లగొండ టూటౌన్ : తెలంగాణలోని క్రైస్తవులు బీఆర్‌ఎస్ పార్టీకి వ్యతిరేకమని, ఎన్నికల్లో ఓటేయకుండా ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ఆల్ ఇండియా కేథలిక్ క్రిస్టియన్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు సంద బాలస్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పదేళ్లుగా క్రిస్టియన్లకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిందేమిలేదని, ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేస్తామన్నారు. క్రిస్టియన్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పి నమ్మించి మోసం చేసిన బీఆర్‌ఎస్‌ను ఓడించాలని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

వ్యక్తి అదృశ్యం



అదృశ్యమైన మాల్యాద్రి

నాంపల్లి : మండలంలోని వడ్డెపల్లి గ్రామానికి చెందిన కె.మాల్యాద్రి(55) గత నెల 10న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ లభించలేదు. అతడి భార్య మంజుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ లచ్చిరెడ్డి శనివారం తెలిపారు. కనిపిస్తే 76590 551123కు సమాచారం ఇవ్వాలని కోరారు.

ఎన్నికల్లో బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వాలి



ప్రచారం నిర్వహిస్తున్న మాదగోని శ్రీనివాస్‌గౌడ్

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ నియోజకవర్గంలో బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ కోరారు. శనివారం పట్టణంలోని 29వ వార్డు జమ్మలగూడ, లైన్‌వాడిలో గడప, గడపకు బీజేపీ కార్యక్రమంలో భాగంగా ఆయన బీజేపీని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నల్లగొండలో బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని సీఎం హామీ ఇచ్చినా ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదన్నారు. కేసీఆర్ ఎన్నో హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని, నియోజకవర్గంలో డబుల్ బెడ్‌రూం ఇల్లు ఒక్కటి కూడా ఇవ్వలేదన్నారు. బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్‌రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు కంకణాల నాగిరెడ్డి, గాలి శ్రీనివాస్, ఆవుల మధు, భాషపాక కిరణ్, సందీప్, ఏరుకొండ హరి పాల్గొన్నారు.

ఘనంగా ఎంగిలిపువ్వు బతుకమ్మ

నల్లగొండ జిల్లా వ్యాప్తంగా శనివారం ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ప్రకృతి ప్రతిబింబించేలా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆడి పాడారు. అనంతరం సమీపంలోని చెరువులు, కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. వేడుకల్లో ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

– సాక్షినెట్‌వర్క్



నల్లగొండ : బీట్‌మార్కెట్ రామకోటి దేవాలయం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు



నల్లగొండలోని రామాలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



నకిరేకల్ : బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి



చిట్యాల : బాలాజీనగర్‌లో..





నల్లగొండలో..



శాలిగౌరారం : మార్కెట్‌కాలనీలో..



నార్కట్‌పల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



బతుకమ్మ పేరుస్తున్న ఎమ్మెల్యే సతీమణి రమాదేవి తదితరులు



ఆర్టీసీ కాలనీలోని శ్రీకృష్ణ ఆలయం వద్ద



నల్లగొండలోని పద్మావతి కాలనీలో ..



శ్రీనగర్ కాలనీలో..



వీటీకాలనీలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో..



నాంపల్లిలోని బ్రహ్మంగారి ఆలయంలో..



చండూరులో..



తిప్పర్తి మండలం పజ్జూరులో..



నల్లగొండలో..



కట్టంగూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



నల్లగొండ : బ్రహ్మకుమారి ఈశ్వరీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక చిత్ర ప్రదర్శన



నల్లగొండ : శివాజీ నగర్‌లో..



నల్లగొండ : ఆర్జాలబావి వినాయక నగర్‌లో..

మునుగోడులో రూ.లక్ష నగదు పట్టివేత

మునుగోడు : మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన వరకాల శ్రీశైలం తన ద్విచక్రవాహనంలో రూ.లక్ష నగదును హైదరాబాద్‌కు తీసుకెళ్తుండగా మండల కేంద్రం శివారులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద పోలీసుల తనిఖీలో శనివారం పట్టుబడ్డాడు. నగదుకు సంబంధించిన ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో నగదు సీజ్ చేసి ఎన్నికల అధికారులకు అందజేయనున్నట్లు ఎస్‌ఐ సీహెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు.

ద్విచక్రవాహనం అపహరణ

మర్రిగూడ : ఇంటి ఆవరణలో నిలిపిఉంచిన రాయల్ ఎన్‌ఫీల్డ్ ద్విచక్రవాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు శనివారం తెల్లవారుజామున అపహరించారు. ఈ సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బాధితుడు వెంకటంపేట ఆంజనేయులు శనివారం ఉదయం లేచి చూడగా కనిపించలేదు. దీంతో సీసీ పుటేజీలను పరిశీలించగా తెల్లవారుజామున ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు మరో వాహనంపై వచ్చి ద్విచక్రవాహనాన్ని నాంపల్లి మీదుగా తీసుకెళ్లినట్లు గుర్తించారు. దీంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

నగదు రహిత వైద్యసేవలు అభినందనీయం

నల్లగొండ టూటౌన్ : రాష్ట్రంలోని పెన్షనర్లకు అన్ని కార్పొరేట్ ఆస్పత్రుల్లో నగదు రహిత వైద్యం అందించేందుకు జీఓ విడుదల చేయడం అభినందనీయమని పెన్షనర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆంజనేయులు అన్నారు. శని వారం పట్టణంలోని పెన్షనర్స్ భవన్‌లో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు గజవెల్లి సత్యం, యాద వాసుదేవ్, రంగయ్య, రామలింగం, పుల్లయ్య, శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత

చిట్యాల : మండలంలోని వెలిమినేడు గ్రామంలో గల కంఠమహేశ్వరస్వామి ఆలయానికి ఐరన్ గ్రీల్స్ ఏర్పాటుకు గాను ఆ గ్రామానికి చెందిన నాతి లక్ష్మీనర్సింహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాతి శ్రీనివాసులు పంపించిన రూ.2.50లక్షల చెక్కును అతడి సోదరులు నాతి కాటమయ్య, నాతి స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు శనివారం అందజేశారు.

హత్యాయత్నం కేసులో రిమాండ్

నాంపల్లి: భూతగదాలతో నాంపల్లి మండలంలోని చిట్టెండపహాడ్ గ్రామానికి చెందిన బుషిపాక సంజీవపై అదే గ్రామానికి చెందిన ముమ్మడి రవీందర్‌రెడ్డి గత నెలలో గొడ్డలితో హత్యాయత్నం చేశాడు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. విచారణలో భాగంగా పోలీసులు పూర్తి వివరాలు సేకరించి శనివారం దేవరకొండ డీఎస్పీ గిరిబాబు ఆధ్వర్యంలో రవీందర్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ, హత్యాయత్నం కేసు నమోదు చేసి దేవరకొండ కోర్టుకు రిమాండ్‌కు తరలించారు. డీఎస్పీ వెంట ఎస్‌ఐ లచ్చిరెడ్డి, రైటర్ వెంకన్న, రాచకొండ సైదులు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

బీఆర్‌ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి




సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్‌ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని జెడ్పీ చైర్మన్, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ బండ నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అధిష్టానం ప్రకటించిన అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పనిచేయాలన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యమకారులకు జరిగిన అన్యాయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయామని, ఉద్యమకారులకు ఆయన అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్‌వలి, చీర పంకజ్‌యాదవ్, జి.వెంకటేశ్వర్లు, గోలి అమరేందర్ రెడ్డి, బక్క పిచ్చయ్య, మైనం శ్రీనివాస్, సింగం రామ్మోహన్, మాలె శరణ్యారెడ్డి, సింగం లక్ష్మి, దొంతం ఇంద్రసేనారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

కనగల్ : మండలంలోని దోరెపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు శనివారం గ్రామసర్పంచ్ అయితగోని యాదయ్యగౌడ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బైరగోని శ్రీను, రాంబాబు, శంకర్, వెంకన్న, నాగరాజు, ఎరుకల శ్రీను, అంజయ్య, దాసరి వరుణ్, స్వామి, గాజుల మధు, లక్ష్మయ్య, మల్లేపల్లి చిన్న రాంరెడ్డి, ఏమిరెడ్డి యాదగిరిరెడ్డి, గణేశ్ తదితరులు ఉన్నారు.

మునుగోడులో గెలుపు మనదే : ఎమ్మెల్యే కూసుకుంట్ల



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

చండూరు : మునుగోడు నియోజకవర్గంలో మరోసారి మన గెలుపు ఖాయమైందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ మండల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని.. ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ప్రజలకు వివరించాలన్నారు. ఉప ఎన్నిక గెలుపు తర్వాత నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేశామన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న, పట్టణ అధ్యక్షుడు భూతరాజు దశరథ, గుర్రం వెంకట్‌రెడ్డి, మధుసూదన్ రావు, ఉజ్జిని అనిల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ గెలుపునకు సమష్టిగా కృషిచేయాలి



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్ : త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపునకు పార్టీ శ్రేణులంతా సమష్టిగా కృషిచేయాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శనివారం పట్టణంలో బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులకు నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బూత్ కమిటీ సభ్యులు ఇంటింటి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు ఎల్లపురెడ్డి సైదిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సోమ యాదగిరి, మున్సిపల్ వైస్‌చైర్మన్ మురారిశెట్టి ఉమారాణికృష్ణమూర్తి, నడికుడి వెంకటేశ్వర్లు, కొండ జానయ్యగౌడ్, సామ శ్రీనివాసరెడ్డి, రాచకొండ వెంకన్న, కౌన్సిలర్‌లు ఉన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష



దీక్ష చేస్తున్న అఖిలపక్ష నాయకులు

మునుగోడు : మండలంలోని కిష్టాపురం గ్రామ శివారులో ఏర్పాటు చేయనున్న ఫార్మా కంపెనీ అనుమతులు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆ గ్రామంలో అఖిలపక్ష నాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష 177వ రోజు శనివారం కొనసాగింది. ప్రజల ప్రాణాలతో పాటు వ్యవసాయ పంటలకు హాని కలిగించే ఫార్మా కంపెనీ ఏర్పాటును నిలిపివేసే వరకు తాము ఆందోళన కొనసాగిస్తామని అఖిలపక్ష పార్టీల నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఫార్మా వ్యతిరేఖ కమిటీ కన్వీనర్ భీమనపల్లి సైదులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

శాలిగౌరారం : త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపుపే లక్ష్యంగా ప్రతీఒక్కరూ పనిచేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ పల్లెబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

మండలంలోని భైరవునిబండ గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ నాయకులు కట్ట వెంకట్‌రెడ్డి, చాడ హతీష్‌రెడ్డి, మామిడి సర్వయ్య, గుండా శ్రీను, గంట శంకర్, కంబాలపల్లి కృష్ణ, శేఖర్‌బాబు, నర్సిరెడ్డి, నతానియేల్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

మర్రిగూడ : ప్రతిఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని ఎస్‌ఐ కె.రంగారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని లెంకలపల్లిలో ప్రజలకు ఎన్నికల నిబంధనలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో బహిరంగంగా మద్యం సేవించడం, ఇతరులకు ఆటంకం కలిగించడం చేయవద్దని, రూ.50వేలకు మించి నగదు తీసుకెళ్తే సంబంధిత ఆధారాలు ఉండాలని, ప్రచారాలను ఎలాంటి భయభ్రాంతులకు గురి చేయకుండా జరుపుకోవాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ శంకర్ రెడ్డి, సిబ్బంది రవి, సైదులు, రమేష్ ఉన్నారు.

పట్టణ వ్యాపారుల సంక్షేమానికి కృషి చేయాలి



ఎమ్మెల్యేను కలిసిన పట్టణ వ్యాపారస్తులు

నార్కట్‌పల్లి : పట్టణంలో ఉన్న వ్యాపారుల సంక్షేమానికి కృషి చేయాలని, ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యాపారులకు పట్టణంలో అనుమతులు ఇవ్వకుండా సహకరించాలని కోరుతూ శనివారం పట్టణ వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యాపారుల అసోసియేషన్ సంఘం అధ్యక్షుడు బోడ వెంకన్నగౌడ్ మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాల నుంచి పట్టణానికి వచ్చి వివిధ రకాల దుకాణాలు ఏర్పాటు చేసుకుని నాణ్యత లేని వస్తువులు విక్రయిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. అందుకు ఎమ్మెల్యే స్పందించి న్యాయం జరిగే విధంగా చూస్తానని, దుకాణాల అద్దె పెరగకుండా సంబంధిత యజమానులతో చర్చిస్తానని ఆయన అన్నట్లు వెంకన్న తెలిపారు. కార్యక్రమంలో వ్యాపార అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కొప్పు అంజన్‌గౌడ్, ప్రధాన కార్యదర్శులు బోయపల్లి గౌడ్, పసునూరి శివరాం, పల్లెర్ల నాగరాజు, సహాయ కార్యదర్శి రమేష్‌రెడ్డి, కన్నెబోయిన లింగస్వామి, చొల్లేటి శ్రీనివాస్‌చారి, నల్లగొండ రాంబాబు, శ్రీనివాస్, కోశాధికారి దుబ్బెటి కనకరావు, గుంటోజు రమేష్‌చారి, బొల్లం సంతోష్ ఉన్నారు.

కోమటిరెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం



నల్లగొండ రూరల్ : కాంగ్రెస్‌లో చేరుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

నల్లగొండ టౌన్ : నల్లగొండ నియోజకవర్గంలో మాజీ మంత్రి, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని కాంగ్రెస్ జిల్లా నాయకుడు బోధనపు వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి 20సంవత్సరాలు నిరంతరం కృషి చేసిన వెంకట్‌రెడ్డి తన కుమారుడి పేరుతో ప్రతీక్ మెమోరియల్ జూనియర్ కళాశాలను నిర్మించి విద్య అందిస్తున్నారని అన్నారు. సమావేశంలో శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్, లక్ష్మయ్య ఉన్నారు.

కాంగ్రెస్‌ను మెజార్టీతో గెలిపించాలి

నల్లగొండ రూరల్ : నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని, కాంగ్రెస్‌ను గెలిపిస్తే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ వర్తిస్తుందని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ వంగూరు లక్ష్మయ్య అన్నారు. శనివారం మండలంలోని కె.కొండారం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు పట్టణంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో తండు వెంకన్న, అవుల లక్ష్మీనారాయణ, జనార్దన్ యాదవ్, పవన్, భిక్షమయ్య, మనోహర్, రమేష్, జయశంకర్ పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు అందించడమే లక్ష్యం



జూలియన్‌ను సన్మానిస్తున్న రైతులు, మహిళలు

కట్టంగూర్ : రైతులకు నాణ్యమై విత్తనాలు అందించడమే మదర్ థెరిస్సా గ్రామీణాభివృద్ధి సంస్థ లక్ష్యమని ఆ ఫౌండర్ డైరెక్టర్ పాలిశెట్టి జూలియన్ అన్నారు. శనివారం మండలంలోని ఎరసానిగూడెంలో మదర్ థెరిస్సా రూరల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో జీవనజ్యోతి విత్తన శుద్ధి కర్మాగారం ఏర్పాటు చేసి 10సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దశాబ్ది వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సంస్థ పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం క్వింటాల్‌కు ఇచ్చే మద్దతు ధర కంటే రూ.150అధికంగా ఇచ్చి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి నాణ్యమైన విత్తనాలు సరఫరా చేస్తున్నామని తెలిపారు. అనంతరం రైతులు, మహిళా సంఘాల సభ్యులు డైరెక్టర్ జూలియన్‌కు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ శిలిగిరెడ్డి వినోదశేఖర్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఆకిటి వెంకన్న, సొసైటీ సభ్యులు పి.విక్రమ్‌సాగర్, ఎం.జోసఫ్, రాజు, కుశలవరెడ్డి, నాగమణి, అనిత, నిర్మల తదితరులు ఉన్నారు.